క్లుప్తంగా

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నాదెండ్ల: గణపవరం నుండి రంగనాయకులు పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని కేంద్రీయ విద్యాలయంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనమహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మహమ్మద్ ఫరూక్ తెలిపారు. ఉదయం 9 గంటలకు తమ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. చిలకలూరిపేట–నరసరావుపేట రహదారిలోని ఇర్లపాడు గ్రామంలో సుమారు రూ.19 కోట్ల వ్యయంతో పదెకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఇర్లపాడు కేంద్రీయ విద్యాలయంలో వన మహోత్సవం నిర్వహించాల్సి ఉండగా, పోలీసు ఆంక్షల కారణంగా నిలిపివేసినట్లు తెలిపారు. జూన్ చివరి నాటికి పాఠశాల భవనాల నిర్మాణ పనులు పూర్తి కానున్నాయని తెలిపారు.

అనుమతులు లేకుండా ర్యాలీలు వద్దు

రాజుపాలెం: ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ షమీర్ బాషా బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం ఎస్ఐ సమస్యాత్మక గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నారు. 6వ తారీకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. అందరు సమన్వయం పాటించాలని, అనుమతులు లేకుండా ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు.

మండలంలో భారీ వర్షం



దుర్గి: నైరుతి రుతుపవనాల ప్రభావంతో మంగళవారం సాయంత్రం మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. వర్షం కురవడంతో వ్యవసాయ పనులు చేసేందుకు నేల అనుకూలంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలలోకి నీరు చేరి ముటుకూరు వాగు, కోలగుట్ల వాగు స్వల్పంగా ప్రవహించాయి. వాతావరణం చల్లబడటంతో ప్రజలు వేసవి తాపం నుంచి ఉపశమనం పొందారు. వాతావరణం అనుకూలించటంతో ట్రాక్టర్‌తో పొలంలో పనులు చేస్తూ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సకాలంలో వర్షాలు.. రైతుల్లో ఆనందం



వెల్దుర్తి: నైరుతి రుతుపవనాల రాకతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురుస్తుండటంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. మంగళవారం సాయంత్రం మండలంలోని పలు గ్రామాలలో భారీ వర్షం కురవటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైతులు తమ పొలాలను దుక్కులు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మే నెల చివరలో, జూన్ మొదటి వారంలోనే వర్షాలు పడుతుండటంతో రైతులు తమ పొలాల్లో దుక్కులు దున్నుకుని పంటలు వేసుకునేందుకు చురుకుగా చేసుకుంటున్నారు. వర్షం గంటకు పైగా కురవటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రైతులు దుక్కులను లోతుగా దున్నుకుని ఎరువులు తోలుకొని భూములను సారవంతం చేసుకోవాలని వ్యవసాయాధికారులు తెలియజేస్తున్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల ఆస్తులపై దాడులు

పిడుగురాళ్ల: వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆస్తులపై టీడీపీ కార్యకర్తలు దాడులు చేశారు. పిడుగురాళ్లకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు జె.పవన్ రెడ్డి ఇంటిపై, రెస్టారెంట్‌పై గుర్తుతెలియని టీడీపీ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం రాళ్లతో దాడి చేశారు. ఆస్తులపై రాళ్ల వర్షంతో ఒక్కసారిగా టీడీపీ కార్యకర్తలు విరుచుకుపడ్డారు. పవన్‌రెడ్డి ఇల్లు, రెస్టారెంట్ పాక్షికంగా దెబ్బతిన్నాయి.

గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం

ముప్పాళ్ల: సార్వత్రిక ఎన్నికల ఫలితాల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో అలజడులు జరగకుండా ముందస్తు చర్యలతో భాగంగా కర్ఫ్యూ అమలు చేసినట్లు ఎస్సై పి.హజరత్తయ్య మంగళవారం తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లో జరిగిన చిన్న పాటి ఘర్షణలపై ఇప్పటికే కేసులు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం జరగకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సిబ్బందితో పాటుగా అదనపు పోలీసు బలగాలతో గ్రామాల్లో పూర్తిస్థాయిలో కర్ఫ్యూ అమలు చేశారు. నలుగురిని గుమికూడనివ్వకుండా, విజయోత్సవ వేడుకలు నిర్వహణలను అడ్డుకొని గ్రామాల్లో పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు అమలు చేశారు. పోలీసులు చర్యలతో గ్రామాల్లో దుకాణాలు, హోటళ్లు కూడా మూసివేయడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.

గెలుపొందిన కూటమి అభ్యర్థులు

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: రాష్ట్రానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడుపై విజయం సాధించారు. మొత్తం 18 రౌండ్ల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రత్తిపాటి పుల్లారావు ఈవీఎంల ద్వారా 1,08,438 ఓట్లు, పోస్టల్ ఓట్లు 1,447 వెరసి మొత్తం 1,09,885 ఓట్లు లభించాయి. కాగా ఆయనకు 56.8 శాతం ఓట్లు నమోదయ్యాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడుకు ఈవీఎం ద్వారా 76,343 ఓట్లు, పోస్టల్ ఓట్లు 747 వెరసి 77,090 ఓట్లు లభించాయి. దీంతో 39.85 శాతం ఓట్లు నమోదయ్యాయి.దీంతో పుల్లారావు 32,795 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా ప్రధానమైన రెండు పార్టీలు పోనూ మిగిలిన 23 మందికి కలిపి 5,698 ఓట్లు రాగా, నోటాకు 780 ఓట్లు లభించాయి. మొత్తం 25 మందికి ఈవీఎం ద్వారా 1,91,196 ఓట్లు, పోస్టల్ ఓట్లు 2,257 కలిపి మొత్తం 1,93,453 ఓట్లు పోలయ్యాయి.

నరసరావుపేటలో...

నరసరావుపేట: నియోజకవర్గ శాసనసభ్యునిగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు గెలుపొందారు. తన ప్రత్యర్థి అయిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై సుమారు 20,405 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అరవిందబాబుకు పోస్టల్ ఓట్లతో కలిపి 1,03, 167 ఓట్లు పోల్‌కాగా, డాక్టర్ గోపిరెడ్డికి 82,762 ఓట్లు పోలయ్యాయి. అరవిందబాబుకు పోస్టల్ ఓట్లు 1897రాగా, గోపిరెడ్డికి 491 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన షేక్ మహబూబు బాషాకు 1811, బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసిన బూదాల కామ్యూల్‌కు 828, గోదాజాన్‌పాల్‌కు 183, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన గోగుల మనోహర్‌కు 128 ఓట్లు పోలయ్యాయి. మంగళవారం జేఎన్‌టీయూ కళాశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపు సాయంత్రం 4గంటల వరకు కొనసాగింది. పోస్టల్ ఓట్లు, ఈవీఎంల ఓట్లు ఒకేసారి నిర్వహించారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ, టీడీపీ అభ్యర్థులుగా ఇరువురు పోటీపడగా డాక్టర్ గోపిరెడ్డి 32,677 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందిన విషయం విదితమే. మరోసారి ఇరువురు పోటీచేయగా ఈసారి అరవిందబాబు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థిగా తలపడి గెలుపొందారు. గెలుపు నిర్ధయం వెలువడగానే పట్టణంలోని అరవిందబాబు గృహం వద్ద, పలు ప్రదేశాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉండటంతో పోలీసులు కొన్ని ప్రదేశాల్లో కలుగచేసుకొని వారిని తరిమివేయగా, మరికొన్ని ప్రదేశాల్లో ప్రేక్షకపాత్ర వహించారు. బాణాసంచాల మోతలు రాత్రి 8 గంటల వరకు వినిపిస్తూనే ఉన్నాయి.

మతి స్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య



వెల్దుర్తి: మతి స్థిమితం లేని ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సిద్ధయ్య (33) ఎంపీ చదువుకొని ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాకపోవటంతో రెండేళ్ల నుంచి మతి స్థిమితం కోల్పోయాడు. ఈ నెల 2వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి, సాయంత్రం వరకు సిద్ధయ్య తిరిగి ఇంటికి రాకపోవటంతో బంధువులు గ్రామంలో విచారించినా ఎక్కడా లేదు. మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని గంగలకుంట రోడ్డుకు పక్కన గల చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సిద్ధయ్య మృతదేహాన్ని చెట్టు నుంచి తొలగించి పోస్టుమార్టం నిర్వహించారు. సిద్ధయ్య తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. అనంతరం బొమ్మనబోయిన పెద బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలకు పాల్పడితే కఠిన చర్యలు

నకరికల్లు: పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వి.రాంబాబు మంగళవారం హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా వివాదాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అన్ని పార్టీల సంయమనం పాటించి ప్రశాంతంగా ఉండాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా వారి గురించి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

పచ్చని పంటకు పచ్చిరొట్ట

- పచ్చిరొట్టతో నేల సారవంతం
- మొక్కలకు అవసరమైన పోషకాల లభ్యత
- సాగుకు సరైన సమయం
- పంటకు అవసరమైన పోషకాలతో అధిక దిగుబడులు
- 50 శాతం రాయితీతో ఆర్బీకేల్లో అందుబాటులో విత్తనాలు
- సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్‌కు 2,103 క్వింటాళ్లకు ప్రతిపాదనలు



సాగు చేసిన జీలుగ పంట

సత్తెనపల్లి: వరి సాగుకు ముందు పొలాల్లో పచ్చిరొట్ట వేయడం నేలకు ఎంతో మేలు చేస్తుంది. భూముల్లో సేంద్రియ కర్బనం పెరిగి పంట దిగుబడులు పెంచుకోవచ్చు. అధిక మోతాదులో వేసే రసాయనిక ఎరువులతో భూములు సారం కోల్పోతాయి. పచ్చిరొట్ట పైర్ల సాగుతో పెట్టుబడులు తగ్గడమే కాకుండా పంట దిగుబడులను పెంచు కోవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. భూమి సారవంతం చేసుకొని వచ్చే వరి పంట వేసే పొలంలో పచ్చిరొట్ట ఎరువులైన జీలుగలు, పిల్లి పెసర, జనుము పంటలను వేసి పూత సమయంలో కలియ దున్నడం వల్ల నేల సారవంతమై అధిక దిగుబడులు సాధించడానికి దోహదం చేస్తాయి. సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాలకు ఇప్పటికే ఈ విత్తనాలు వచ్చాయి. విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా డి-క్రిష్ దరఖాస్తులో రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతు వాటా నగదు చెల్లిస్తే ఏపీ సీడ్స్ ద్వారా నాణ్యమైన విత్తనాలు పొందవచ్చు. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజక వర్గాలకు జీలుగా 948 క్వింటాళ్లు, జనుము 574 క్వింటాళ్లు, పిల్లి పెసర 581 క్వింటాళ్లు, మొత్తం 2,103 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని ప్రతి పాదనలు పంపారు. జీలుగా కిలో రూ.88 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.44 కు, పిల్లి పెసర కిలో రూ.134 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.67కు, జనుము కిలో రూ.88 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.44 రైతులకు అందజేస్తున్నారు.

పచ్చి రొట్టతో లాభాలు..

పచ్చి రొట్టను భూముల్లో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుంది. భూమి బాగా గుల్ల బారుతుంది. భూమిలో స్థూల సూక్ష్మ పోషకాల లభ్యత పెరుగుతుంది. భూమికి తేమను ఎక్కువ రోజులు నిలుపుకునే శక్తి వస్తుంది. పంట నాణ్యత పెరుగుతుంది. పంటకు మార్కెట్లో మంచి ధర పలుకుతుంది. చౌడుభూములకు వేరు బుడిపెలు ఉండడం వల్ల నత్రజని స్థిరీకరిస్తాయి. సారవంతమైన నేలలను చౌడు భూములుగా మారకుండా నివారిస్తాయి. ఒకవేళ భూముల్లో ఏదైనా లవణాల సంఖ్య ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించి సారవంతమైన భూమిగా చేస్తాయి.

జీలుగులు...

జీలుగా పైరును తేలికపాటి నేలల్లో, ఇసుక నేలల్లో సాగు చేసుకోవచ్చు. చౌడు భూముల్లోనూ సాగు చేయవచ్చు. చౌడులో ఉన్న లవణాలను తీసివేసి మంచి భూమిగా తయారు చేయడానికి ఈ జీలుగా పైరు ఉపయోగపడుతుంది. జీలుగ నుంచి ఎకరానికి ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుంది. ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువులో నీరు ఇంకిపోయే తేలికపాటి ఎర్ర నేలల్లో, ఇసుక నేలల్లో బాగా పెరుగుతుంది. ఈ జనుము పచ్చిరొట్ట ఎరువుగా, పశువులకు మేతగాను ఉపయోగ పడుతుంది. జనుము పైరు త్వరగా పెరిగి మృదువైన ఆకులను ఇస్తుంది. ఎకరానికి 15 కిలోల విత్తనం అవసరం. పైరు పూతకు వచ్చే సమయంలో భూమిలో కలియ దున్నాలి. ఎకరానికి ఐదు నుంచి ఆరు టన్నులు పచ్చిరొట్ట ఎరువు వస్తుంది. ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువులో 16–24 కిలోల నత్రజని ఉంటుంది. అంతేకాకుండా 7.5 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ వస్తుంది.

మండలాల వారీగా పచ్చిరొట్ట విత్తనాల ఎలాట్ (క్వింటాళ్లలో)

మండలం	జీలుగలు	జనుము	పిల్లిపెసర	మొత్తం
సత్తెనపల్లి	55	64	100	219
ముప్పాళ్ళ	116	104	75	295
రాజుపాలెం	135	96	48	279
నకరికల్లు	229	107	55	391
పెదకూరపాడు	45	55	76	176
అమరావతి	93	30	64	187
క్రోసూరు	118	68	68	254
అచ్చంపేట	109	11	52	172
బెల్లంకొండ	48	39	43	130
మొత్తం	948	574	581	2,103

పెట్టుబడి వ్యయం తగ్గుతుంది....

జనుము, జీలుగ, పిల్లి పెసర వదితర రకాలను ఖరీఫ్, రబీకి మధ్య సాగు చేసుకోవాలి. వీటిని పూత దశ వరకు పెంచి ఖరీఫ్ పంట వేసేముందు భూమిలో కలియ దున్నాలి. పచ్చిరొట్ట పైర్లలో స్థూలపోషకాలు అధికంగా ఉంటాయి. నత్రజని 1.8 నుంచి 3.5 శాతం, భాస్వరం 0.1 నుంచి 0.3 శాతం, పొటాషియం 0.5 నుంచి 2 శాతం వరకు ఉంటాయి. స్థూల పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు సైతం భూమికి లభిస్తాయి. పంటల ఎదుగుదలకు ఈ మూడు పోషకాలు ఎంతో అవసరం. భూమి లోపల నిక్షిప్తమైన పోషకాలను ఈ పైర్లు వెలికి తీస్తాయి. పచ్చిరొట్ట సాగుతో 30 శాతం రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది. రైతులు ఆర్థికంగా లాభ పడటానికి పచ్చిరొట్ట పైర్లు దోహదం చేస్తాయి. ఎరువుల ధరలు ఆకాశం అంటుతున్న ప్రస్తుత తరుణంలో వీటి సాగుతో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని విజేత బార్ అండ్ రెస్టారెంట్ ఎదుట మంగళవారం జరిగింది. వివరాల మేరకు..పట్టణానికి చెందిన షేక్ ముస్తఫా (46) రోడ్డుపై వెళ్తుండగా గుంటూరు వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ముస్తఫా పైనుంచి కారు వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. చెవుల్లో నుంచి రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పల్నాటి గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం

- నిర్మానుష్యంగా ఉన్న ప్రధానరహదారులు
- గ్రామాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి
- పక్కాగా 144 సెక్షన్ అమలు



నిర్మానుష్యంగా ఉన్న బస్టాండ్ ఏరియా

రెంటచింతల: సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో మండలంలోని పలు గ్రామాలలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో జిల్లా ఎస్పీ మలిక గార్గ్ ప్రత్యేక ఆదేశాల మేరకు వందల సంఖ్యలో ప్రత్యేక పోలీసులు, దళాల ఇక్కడకు చేరుకున్నాయి. ఎన్నికల ఫలితాల సందర్భంగా మండలంలోని గ్రామాలలో ప్రజలు ఘర్షణలకు పాల్పడకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకున్నారు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వాహనాల ద్వారా పోలీసులు గ్రామాలలో గస్తీ తిరగడంతో ప్రతి గ్రామంలో వీధులన్నీ కూడా జన సంచారం లేకుండా నిర్మానుష్యంగా కర్ఫ్యూ వాతావరణాన్ని తలపిస్తున్నాయి.

రెంటచింతలలో అలముకున్న నిశబ్దం

రెంటచింతల: సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం మండల కేంద్రమైన రెంటచింతలలో నిశబ్దం అలముకుంది. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి రెంటచింతల మండలం పెట్టనికోటగా ఉంది. పార్టీకి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొండలలేదు. వైఎస్సార్ ఆశయ సాధన కోసం ఏర్పాటు చేసిన పార్టీ ఆవిర్భావం నుంచి 2012 ఉప ఎన్నికలలో 3,451 ఓట్లు, 2014 సార్వత్రిక ఎన్నికలలో 2,030 ఓట్లు, గత 2019 సార్వత్రిక ఎన్నికలలో పైగా 5,686 ఓట్ల మెజార్టీ వచ్చింది. ప్రస్తుత 2024 ఎన్నికలలో ఒక్కసారిగా పట్టుకోల్పోవడంతో పార్టీ శ్రేణులలో ఆంతర్యమనం మొదలైంది. 5 సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి సామాజిక వర్గానికి మేలు చేసినా మెజార్టీ రాకపోవడంతో తప్పు ఎక్కడ జరిగిందని అని ఆలోచనలో పడ్డారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పూర్తిస్థాయిలో ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా రావడంతో అనేక అనుమానాలకు తావిస్తుందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. మే 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల సమయంలో తుమ్మకోట, పాలువాయి గేటు, రెంటాల, జెట్టిపాలెం గ్రామాలలో జరిగిన ఘటనల మేరకు జిల్లా ఎస్పీ మలిక గార్గ్ ప్రత్యేక ఆదేశాల మేరకు స్పెషల్ డీఎస్పీ పి.వెంకటేశ్వర రావు నేతృత్వంలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం రెంటచింతలలో ప్రత్యేక దళాలు, పోలీసులు మోహరించడంతో గ్రామంలోని వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. ప్రత్యేక దళాలు, పోలీసులతో గ్రామాలలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నట్లు ఎస్ఐ ఎం.ఆంజనేయులు తెలిపారు.

మండలంలో 144 సెక్షన్ అమలు

వెల్దుర్తి: మండలంలోని పలు గ్రామాలలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పోలీసులు గ్రామాలలో ముందస్తు చర్యలలో భాగంగా ప్రతి గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం నుంచి పోలీసులు వెల్దుర్తి, శిరిగిరిపాడు, మిట్టమీదిపల్లె, గంగలకుంట, గొట్టిపాళ్ల, కండ్లకుంట, కొత్తపుల్లారెడ్డి గూడెం, గుండ్లపాడు, మండాది, రచ్చమల్లపాడు, ఉప్పలపాడు, పట్టచీడు గ్రామాలలో పాటు తండాలలో సైతం పోలీసు పికెటింగ్‌లు ఏర్పాటు చేశారు. పోలీసులు కౌంటింగ్ జరుగుతున్న సమయంలో రోడ్లపై ఎవరూ తిరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఫలితాలు వెలువడటంతో గ్రామాలలో ఉత్కాంఠతతో పరుగులు పెడుతుండటంతో వారిని తరిమికొట్టారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ కె.సురేష్ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్స్ ఏర్పాటు చేసుకుని మండలంలోని అన్ని గ్రామాలలో తిరుగుతూ ప్రజలను బజారులోకి రానివ్వకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. గ్రామాలలో కర్ఫ్యూ వాతావరణం నెలకొనడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. మండలంలోని పలు గ్రామాలు సమస్యాత్మకం, అత్యంత సమస్యాత్మకంగా గుర్తింపు పొందడంతో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు.

మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలెవ్వరూ విచ్చలవిడిగా వీధుల్లో తిరగవద్దని మైకుల ద్వారా ప్రచారం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పోలీసు పికెట్ కొనసాగుతుంది. మూడు రోజుల పాటు గ్రామంలో పోలీసు పికెట్ కొనసాగుతుందని ప్రజలు సహకరించాలని పోలీసు వారు కోరుతున్నారు. కౌంటింగ్ అనంతరం మండలంలో ఎక్కడా బాణసంచా కాల్చకుండా, కేరింతలు, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టారు.

ఫలితాల వేళ కర్ఫ్యూ వాతావరణం



నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రహదారి



షాపులు మూసి ఉన్న దృశ్యం



నిర్మానుష్యంగా ఉన్న మాచర్ల–గుంటూరు ప్రధాన రహదారి

దుర్గి: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మండల వ్యాప్తంగా 144 సెక్షన్‌ను పోలీసులు పకడ్బందీగా నిర్వహించారు. మంగళవారం పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో పలు గ్రామాలలో కవాతులు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి కదలికలపై పూర్తి నిఘా ఉంచారు. ఎస్ఐ ఎస్.కోటయ్య ఆధ్వర్యంలో శాంతిభద్రతలను అదుపు చేస్తూ ఎటువంటి అల్లర్లు జరగకుండా చూశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళ బాణసంచా కాల్చకుండా, ఇతరులను ఇబ్బంది కలిగించటం వంటివి లేకుండా చేశారు. అల్లర్లు జరగకుండా చర్యలు చేపట్టడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మండల కేంద్రమైన దుర్గిలో రహదారులన్నీ నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. ప్రజలు ఇళ్లకే పరిమితమై టీవీలను వీక్షిస్తూ ఫలితాలను ఆసక్తిగా చూశారు.

గురజాలపై పోలీసుల పట్టు

గురజాల: గురజాల మండలంపై పోలీసులు పట్టు సాధించారు. గత నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని మండలంలో జరిగిన కొట్లాటలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల అనంతరం జరిగిన గొడవలు మరలా పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి పోలీసులు గ్రామాల్లో ప్రజలు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రహదారులు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. కర్ఫ్యూ వాతావరణం గురజాలలో చోటు చేసుకుంది. ఎటువంటి అల్లర్లు జరగకుండా పోలీసులు ప్రతి కూడలిలో గస్తీ కాశారు. డీఎస్పీ సీహెచ్ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సీఐ బి.భాస్కర్, ఎస్ఐలు బి.అనంతకృష్ణ, సౌందర్యరాజన్‌లు గ్రామాల్లో పర్యటిస్తూ ఎటువంటి అల్లర్లు జరగకుండా చర్యలు చేపట్టారు.

చిలకలూరిపేట కౌంటింగ్ ఇలా..

- 18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు
- పోస్టల్ బ్యాలెట్లు ప్రత్యేక కౌంటింగ్




చిలకలూరిపేట: గతనెల 13వ తేదీన జరిగిన నాల్గో విడత సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం అధికారులు వెల్లడించారు. చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన, స్వతంత్ర అభ్యర్థులు 25 మంది పోటీ చేసినప్పటికీ ప్రధానంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, టీడీపీ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు మధ్య గట్టి పోటీ జరిగింది. నరసరావుపేటలోని జేఎన్‌టీయూ కళాశాలలో ఎన్నికల అధికారులు తొలిగా ఓటింగ్ లెక్కింపు ప్రక్రియ చిలకలూరిపేట నియోజకవర్గానికి కావడం గమనార్హం. ముందుగా పోస్టల్ ఓటింగ్ ప్రత్యేకించి లెక్కిస్తూ, ఈవీఎం కౌంటింగ్‌ను 18 రౌండ్లలో పూర్తి చేశారు. నియోజకవర్గంలో మొత్తం 2,26,646 ఓట్లు ఉండగా వాటిలో 1,08,392 మంది పురుష ఓటర్లు, 1,18,205 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

ఇందులో పురుషులు 92,762 మంది, మహిళలు 95,855 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీటిలో వైఎస్సార్‌సీపీకు 77,036 ఓట్లు దక్కించుకోగా, టీడీపీకు 1,09,573 ఓట్లు సాధించుకుంది. ఐవిగాక హోం, సర్వీస్, పోస్టల్ బ్యాలెట్లు 2,319 ఓట్లు వచ్చాయి. వీటిలో వైఎస్సార్‌సీపీకు 764 కాగా, టీడీపీకి 1489 వచ్చాయి. నోటకు 788 ఓట్లు వేయగా, మిగిలినవి ఇతరులకు దక్కాయి.


రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు ఇలా...

రౌండ్	వైఎస్సార్‌సీపీ	టీడీపీ
1.	4867	7130
2.	4658	5788
3.	4782	6530
4.	5814	5273
5.	4660	5708
6.	4337	5137
7.	3480	5348
8.	4321	5294
9.	3783	6294
10.	4593	6949
11.	4113	7805
12.	4695	7106
13.	5094	7290
14.	2731	8340
15.	5130	6994
16.	4343	6159
17.	5060	5365
18.	575	1063

వైఎస్సార్‌సీపీ కుటుంబంపై టీడీపీ కార్యకర్తల దాడి



గాయపడిన సంపత్ వెంకటరావమ్మ



గాయపడిన సంపత్ జయరాజు

గురజాల: వైఎస్సార్‌సీపీకి చెందిన కుటుంబంపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం మూకుమ్మడిగా దాడి చేశారు. గురజాల మండలంలోని పల్లగుంత గ్రామంలో ఆ పార్టీకి చెందిన సంపత్ జయరాజు కుటుంబంపై టీడీపీకి చెందిన కార్యకర్తలు వెళ్లి ఇంటిపై రాళ్లతో దాడి చేసి, కర్రలతో కొట్టారు. జయరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదనే అక్కసుతో వైఎస్సార్‌సీపీలో తిరుగుతున్నావనే కోపంతో మా కుటుంబంపై దాడి చేశారన్నారు. దాడిలో సంపత్ జయరాజు తలకు గాయం కాగా జయరాజు తల్లి సంపత్ వెంకటరావమ్మ చేతికి, తలకు గాయాలయ్యాయి. వీరిని వెంటనే గురజాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రంకు తరలించి వైద్య సేవలు అందించారు.

క్లుప్తంగా

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నాదెండ్ల: గణపవరం చుండి రంగనాయకులు పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని కేంద్రీయ విద్యాలయంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనమహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మహమ్మద్ ఫరూక్ తెలిపారు. ఉదయం 9 గంటలకు తమ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. చిలకలూరిపేట-నరసరావుపేట రహదారిలోని ఇర్లపాడు గ్రామంలో సుమారు రూ.19 కోట్ల వ్యయంతో పదెకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఇర్లపాడు కేంద్రీయ విద్యాలయంలో వన మహోత్సవం నిర్వహించాల్సి ఉండగా, పోలీసు ఆంక్షల కారణంగా నిలిపివేసినట్లు తెలిపారు. జూన్ చివరి నాటికి పాఠశాల భవనాల నిర్మాణ పనులు పూర్తి కానున్నాయని తెలిపారు.

అనుమతులు లేకుండా ర్యాలీలు వద్దు

రాజుపాలెం: ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ షమీర్ బాష బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం ఎస్ఐ సమస్యాత్మక గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నారు. 6వ తారీకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. అందరు సమన్వయం పాటించాలని, అనుమతులు లేకుండా ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు.

మండలంలో భారీ వర్షం



దుర్గి: నైరుతి రుతుపవనాల ప్రభావంతో మంగళవారం సాయంత్రం మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతులు పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. వర్షం కురవటంతో వ్యవసాయ పనులు చేసేందుకు నేల అనుకూలంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలలోకి నీరు చేరి ముటుకూరు వాగు, కోలగుట్ల వాగు స్వల్పంగా ప్రవహించాయి. వాతావరణం చల్లబడటంతో ప్రజలు వేసవి తాపం నుంచి ఉపశమనం పొందారు. వాతావరణం అనుకూలించటంతో ట్రాక్టర్‌తో పొలాలలో పనులు చేస్తూ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సకాలంలో వర్షాలు.. రైతుల్లో ఆనందం



వెల్దుర్తి: నైరుతి రుతుపవనాల రాకతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురుస్తుండటంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. మంగళవారం సాయంత్రం మండలంలోని పలు గ్రామాలలో భారీ వర్షం కురవటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైతులు తమ పొలాలను చదును చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మే నెల చివరలో, జూన్ మొదటి వారంలోనే వర్షాలు పడుతుండటంతో రైతులు తమ పొలాల్లో దుక్కులు దున్నుకుని పంటలు వేసుకునేందుకు చదును చేసుకుంటున్నారు. వర్షం గంటకు పైగా కురవటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రైతులు దుక్కులను లోతుగా దున్నుకుని ఎరువులు తోలుకొని భూములను సారవంతం చేసుకోవాలని వ్యవసాయధికారులు తెలియజేస్తున్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల ఆస్తులపై దాడులు

పిడుగురాళ్ల: వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆస్తులపై టీడీపీ కార్యకర్తలు దాడులు చేశారు. పిడుగురాళ్లకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు జి.పవన్ రెడ్డి ఇంటిపై, రెస్టారెంట్‌పై గుర్తుతెలియని టీడీపీ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం రాళ్లతో దాడి చేశారు. ఆస్తులపై రాళ్ల వర్షంతో ఒక్కసారిగా టీడీపీ కార్యకర్తలు విరుచుకుపడ్డారు. పవన్‌రెడ్డి ఇల్లు, రెస్టారెంట్ పాక్షికంగా దెబ్బతిన్నాయి.

గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం

ముప్పాళ్ల: సార్వత్రిక ఎన్నికల ఫలితాల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో అలజడులు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా కర్ఫ్యూ అమలు చేసినట్లు ఎస్సై పి.హజరతయ్య మంగళవారం తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లో జరిగిన చిన్నపాటి ఘర్షణలపై ఇప్పటికే పలు కేసులు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం జరగకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సిబ్బందితో పాటుగా అదనపు పోలీసు బలగాలతో గ్రామాల్లో పూర్తిస్థాయిలో కర్ఫ్యూ అమలు చేశారు. నలుగురిని గుమికూడనివ్వకుండా, విజయోత్సవ వేడుకలు నిర్వహణను అడ్డుకొని గ్రామాల్లో పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు అమలు చేశారు. పోలీసులు చర్యలతో గ్రామాల్లో దుకాణాలు, హోటళ్లు కూడా మూసివేయటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.

గెలుపొందిన కూటమి అభ్యర్థులు

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: రాష్ట్రానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడుపై విజయం సాధించారు. మొత్తం 18 రౌండ్ల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రత్తిపాటి పుల్లారావుకు ఈవీఎంల ద్వారా 1,08,438 ఓట్లు, పోస్టల్ ఓట్లు 1,447 వెరసి మొత్తం 1,09,885 ఓట్లు లభించాయి. కాగా ఆయనకు 56.8 శాతం ఓట్లు నమోదయ్యాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడుకు ఈవీఎం ద్వారా 76,343 ఓట్లు, పోస్టల్ ఓట్లు 747 వెరసి 77,090 ఓట్లు లభించాయి. దీంతో 39.85 శాతం ఓట్లు నమోదయ్యాయి.దీంతో పుల్లారావు 32,795 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా ప్రధానమైన రెండు పార్టీలు పోనూ మిగిలిన 23 మందికి కలిపి 5,698 ఓట్లు రాగా, నోటాకు 780 ఓట్లు లభించాయి. మొత్తం 25 మందికి ఈవీఎం ద్వారా 1,91,196 ఓట్లు, పోస్టల్ ఓట్లు 2,257 కలిపి మొత్తం 1,93,453 ఓట్లు పోలయ్యాయి.

నరసరావుపేటలో...

నరసరావుపేట: నియోజకవర్గ శాసనసభ్యునిగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు గెలుపొందారు. తన ప్రత్యర్థి అయిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై సుమారు 20,405 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అరవిందబాబుకు పోస్టల్ ఓట్లతో కలిపి 1,03,167 ఓట్లు పోల్‌కాగా, డాక్టర్ గోపిరెడ్డికి 82,762 ఓట్లు పోలయ్యాయి.
అరవిందబాబుకు పోస్టల్ ఓట్లు 1897రాగా, గోపిరెడ్డికి 491 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన షేక్ మహబూబు బాషాకు 1811, బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసిన బూదాల శామ్యూల్‌కు 828, గోదాజాన్‌పాల్‌కు 183, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన గోగుల మనోహర్‌కు 128 ఓట్లు పోలయ్యాయి. మంగళవారం జేఎన్‌టీయూ కళాశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపు సాయంత్రం 4గంటల వరకు కొనసాగింది. పోస్టల్ ఓట్లు, ఈవీఎంల ఓట్లు ఒకేసారి నిర్వహించారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ, టీడీపీ అభ్యర్థులుగా ఇరువురు పోటీపడగా డాక్టర్ గోపిరెడ్డి 32,677 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందిన విషయం విదితమే. మరోసారి ఇరువురు పోటీచేయగా ఈసారి అరవిందబాబు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థిగా తలపడి గెలుపొందారు. గెలుపు నిర్ణయం వెలువడగానే పట్టణంలోని అరవిందబాబు గృహం వద్ద, పలు ప్రదేశాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.
పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉండటంతో పోలీసులు కొన్ని ప్రదేశాల్లో కలుగచేసుకొని వారిని తరిమివేయగా, మరికొన్ని ప్రదేశాల్లో ప్రేక్షకపాత్ర వహించారు. బాణాసంచాల మోతలు రాత్రి 8 గంటల వరకు విన్పిస్తూనే ఉన్నాయి.

మతి స్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య



వెల్దుర్తి: మతి స్థిమితం లేని ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సిద్ధయ్య (33) ఎంఏ చదువుకొని ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాకపోవటంతో రెండేళ్ల నుంచి మతి స్థిమితం కోల్పోయాడు. ఈ నెల 2వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి.. సాయంత్రం వరకు సిద్ధయ్య తిరిగి ఇంటికి రాకపోవటంతో బంధువులు గ్రామంలో విచారించినా ఎక్కడా లేడు. మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని గంగలకుంట రోడ్డుకు పక్కన గల చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సిద్ధయ్య మృతదేహాన్ని చెట్టు నుంచి తొలగించి పోస్టుమార్టం నిర్వహించారు. సిద్ధయ్య తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. అనంతరం బొమ్మనబోయిన పెద బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలకు పాల్పడితే కఠిన చర్యలు

నకరికల్లు: పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి.రాంబాబు మంగళవారం హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా వివాదాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అన్ని పార్టీలు సంయమనం పాటించి ప్రశాంతంగా ఉండాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన వారి గురించి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

పచ్చని పంటకు పచ్చిరొట్ట

- పచ్చిరొట్టతో నేల సారవంతం
- మొక్కలకు అవసరమైన పోషకాల లభ్యత
- సాగుకు సరైన సమయం
- పంటకు అవసరమైన పోషకాలతో అధిక దిగుబడులు
- 50 శాతం రాయితీతో ఆర్బీకేల్లో అందుబాటులో విత్తనాలు
- సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్‌కు 2,103 క్వింటాళ్లకు ప్రతిపాదనలు

సత్తెనపల్లి: వరి సాగుకు ముందు పొలాల్లో పచ్చిరొట్ట వేయడం నేలకు ఎంతో మేలు చేస్తుంది. భూముల్లో సేంద్రీయ కర్బణం పెరిగి పంట దిగుబడులు పెంచుకోవచ్చు. అధిక మోతాదులో వేసే రసాయనక ఎరువులతో భూములు సారం కోల్పోతాయి. పచ్చిరొట్ట పైర్ల సాగుతో పెట్టుబడులు తగ్గడమే కాకుండా పంట దిగుబడులను పెంచు కోవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. భూమిని సారవంతం చేసుకో వడానికి వరి పంట వేసే పొలంలో పచ్చిరొట్ట ఎరువులైన జీలుగలు, పిల్లి పెసర, జనుము పంటలను వేసి పూత సమయంలో కలియ దున్నడం వల్ల నేల సారవంతమై అధిక దిగుబడులు సాధించడానికి దోహదం చేస్తాయి. సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాలకు ఇప్పటికే ఈ విత్తనాలు వచ్చాయి. విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా డి-క్రిష్ దరఖాస్తులో రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతు వాటా నగదు చెల్లిస్తే ఏపీ సీడ్స్ ద్వారా నాణ్యమైన విత్తనాలు పొందవచ్చు. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజక వర్గాలకు జీలుగా 948 క్వింటాళ్లు, జనుము 574 క్వింటాళ్లు, పిల్లి పెసర 581 క్వింటాళ్లు, మొత్తం 2,103 క్వింటాళ్లు విత్తనాలు అవసరమని ప్రతి పాదనలు పంపారు. జీలుగా కిలో రూ.88 అమ్ముతుండగా 50 శాతం సబ్సిడీతో రూ.44 కు, పిల్లి పెసర కిలో రూ.134 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.67కు, జనుము కిలో రూ.88 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.44 రైతులకు అందజే యనున్నారు.

పచ్చి రొట్టతో లాభాలు..

పచ్చి రొట్టను భూముల్లో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుంది. భూమి బాగా గుల్ల బారుతుంది. భూమిలో స్థూల సూక్ష్మ పోషకాల లభ్యత పెరుగుతుంది. భూమికి తేమను ఎక్కువ రోజులు నిలుపుకునే శక్తి వస్తుంది. పంట నాణ్యత పెరుగుతుంది. పంటకు మార్కెట్‌లో మంచి ధర పలుకుతుంది. పచ్చిరొట్టకు వేరు బుడిపెలు ఉండడం వల్ల నత్రజనిని స్థిరీకరిస్తాయి. సారవంతమైన నేలలను చౌడు భూములుగా మారకుండా నివారిస్తాయి. ఒకవేళ భూముల్లో ఏదైనా లవణాల సంఖ్య ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించి సారవంతమైన భూమిగా చేస్తాయి.

జీలుగులు...



సాగు చేసిన జీలుగ పంట

జీలుగా పైరును తేలికపాటి నేలల్లో, ఇసుక నేలల్లో సాగు చేసుకోవచ్చు. చౌడు భూముల్లోనూ సాగు చేయవచ్చు. చౌడులో ఉన్న లవణాలను తీసివేసి మంచి భూమిగా తయారు చేయడానికి ఈ జీలుగా పైరు ఉపయోగపడుతుంది. జీలుగ నుంచి ఎకరానికి ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుంది. ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువులో నీరు ఇంకిపోయే తేలికపాటి ఎర్ర నేలల్లో, ఇసుక నెలల్లో బాగా పెరుగుతుంది. ఈ జనుము పచ్చిరొట్ట ఎరువుగా, పశువులకు మేతగాను ఉపయోగ పడుతుంది. జనుము పైరు త్వరగా పెరిగి మృదువైన ఆకులను ఇస్తుంది. ఎకరానికి 15 కిలోల విత్తనం అవసరం. పైరు పూతకు వచ్చే సమయంలో భూమిలో కలియ దున్నాలి. ఎకరానికి ఐదు నుంచి ఆరు టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుంది. ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువులో 16-24 కిలోల నత్రజని ఉంటుంది. అంతేకాకుండా 7.5 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ వస్తుంది.

పెట్టుబడి వ్యయం తగ్గుతుంది....

జనుము, జీలుగ, పిల్లి పెసర తదితర రకాలను ఖరీఫ్, రబీకి మధ్య సాగు చేసుకోవాలి. వీటిని పూత దశ వరకు పెంచి ఖరీఫ్ పంట వేసేముందు భూమిలో కలియ దున్నాలి. పచ్చిరొట్ట పైర్లలో స్థూలపోషకాలు అధికంగా ఉంటాయి. నత్రజని 1.8 నుంచి 3.5 శాతం, భాస్వరం 0.1 నుంచి 0.3 శాతం, పొటాషియం 0.5 నుంచి 2 శాతం వరకు ఉంటాయి. స్థూల పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు సైతం భూమికి లభిస్తాయి. పంటల ఎదుగుదలకు ఈ మూడు పోషకాలు ఎంతో అవసరం. భూమి లోపల నిక్షిప్తమైన పోషకాలను ఈ పైర్లు వెలికి తీస్తాయి. పచ్చిరొట్ట సాగుతో 30 శాతం రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది. రైతులు ఆర్థికంగా లాభ పడటానికి పచ్చిరొట్ట పైర్లు దోహదం చేస్తాయి. ఎరువుల ధరలు ఆకాశం అంటుతున్న ప్రస్తుత తరుణంలో వీటి సాగుతో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది.

మండలాల వారీగా పచ్చిరొట్ట విత్తనాల ఎలాట్ (క్వింటాళ్లలో)

మండలం	జీలుగలు	జనుము	పిల్లిపెసర	మొత్తం
సత్తెనపల్లి	55	64	100	219
ముప్పాళ్ళ	116	104	75	295
రాజుపాలెం	135	96	48	279
నకరికల్లు	229	107	55	391
పెదకూరపాడు	45	55	76	176
అమరావతి	93	30	64	187
క్రోసూరు	118	68	68	254
అచ్చంపేట	109	11	52	172
బెల్లంకొండ	48	39	43	130
మొత్తం	948	574	581	2,103

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని విజేత బార్ అండ్ రెస్టారెంట్ ఎదుట మంగళవారం జరిగింది. వివరాల మేరకు..పట్టణానికి చెందిన షేక్ ముస్తఫా (46) రోడ్డుపై వెళ్తుండగా గుంటూరు వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ముస్తఫా పైనుంచి కారు వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. చెవుల్లో నుంచి రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పల్నాటి గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం

- నిర్మానుష్యంగా ఉన్న ప్రధానరహదారులు
- గ్రామాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి
- పక్కాగా 144 సెక్షన్ అమలు

రెంటచింతల: సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో మండలంలోని పలు గ్రామాలలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ప్రత్యేక ఆదేశాల మేరకు వందల సంఖ్యలో ప్రత్యేక పోలీసులు, దళాలు ఇక్కడకు చేరుకున్నాయి. ఎన్నికల ఫలితాల సందర్భంగా మండలంలోని గ్రామాలలో ప్రజలు ఘర్షణలకు పాల్పడకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకున్నారు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వాహనాల ద్వారా పోలీసులు గ్రామాలలో గస్తీ తిరగడంతో ప్రతి గ్రామంలో వీధులన్నీ కూడా జన సంచారం లేకుండా నిర్మానుష్యంగా కర్ఫ్యూ వాతావరణాన్ని తలపిస్తున్నాయి.

రెంటచింతలలో అలముకున్న నిశబ్దం

రెంటచింతల: సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం మండల కేంద్రమైన రెంటచింతలలో నిశబ్దం అలముకుంది. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి రెంటచింతల మండలం పెట్టనికోటగా ఉంది. పార్టీకి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కొదవలేదు. వైఎస్సార్ ఆశయ సాధన కోసం ఏర్పాటు చేసిన పార్టీ ఆవిర్భావం నుంచి 2012 ఉప ఎన్నికలలో 3,451 ఓట్లు, 2014 సార్వత్రిక ఎన్నికలలో 2,030 ఓట్లు, గత 2019 సార్వత్రిక ఎన్నికలలో సైతం 5,686 ఓట్ల మెజార్టీ వచ్చింది. ప్రస్తుత 2024 ఎన్నికలలో ఒక్కసారిగా పట్టుకోల్పోవడంతో పార్టీ నేతలలో అంతర్మథనం మొదలైంది. 5 సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి సామాజిక వర్గానికి మేలు చేసినా మెజార్టీ రాకపోవడంతో తప్పు ఎక్కడ జరిగింది అని ఆలోచనలో పడ్డారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పూర్తిస్థాయిలో ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా రావడంతో అనేక అనుమానాలకు తావిస్తుందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. మే 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల సమయంలో తుమృకోట, పాలువాయి గేటు, రెంటాల, జెట్టిపాలెం గ్రామాలలో జరిగిన ఘటనల మేరకు జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ప్రత్యేక ఆదేశాల మేరకు స్పెషల్ డీఎస్పీ పి.వెంకటేశ్వర రావు నేతృత్వంలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం రెంటచింతలలో ప్రత్యేక దళాలు, పోలీసులు మోహరించడంతో గ్రామంలోని వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. ప్రత్యేక దళాలు, పోలీసులతో గ్రామాలలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నట్లు ఎస్ఐ ఎం.ఆంజనేయులు తెలిపారు.



నిర్మానుష్యంగా ఉన్న బస్టాండ్ ఏరియా

మండలంలో 144 సెక్షన్ అమలు

వెల్దుర్తి: మండలంలోని పలు గ్రామాలలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పోలీసులు గ్రామాలలో ముందస్తు చర్యలలో భాగంగా ప్రతి గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం నుంచి పోలీసులు వెల్దుర్తి, శిరిగిరిపాడు, మిట్టమీదిపల్లె, గంగలకుంట, గొట్టిపాళ్ళ, కండ్లకుంట, కొత్తపుల్లారెడ్డి గూడెం, గుండ్లపాడు, మండాది, రచ్చమల్లపాడు, ఉప్పలపాడు, పట్లవీడు గ్రామాలతో పాటు తండాలలో సైతం పోలీసు పికెట్‌లను ఏర్పాటు చేశారు. పోలీసులు కౌంటింగ్ జరుగుతున్న సమయంలో రోడ్లపై ఎవరూ తిరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఫలితాలు వెలువడటంతో గ్రామాలలో ఉత్సాహంతో పరుగులు పెడుతుండటంతో వారిని తరిమికొట్టారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ కె.సురేష్ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్స్ ఏర్పాటు చేసుకుని మండలంలోని అన్ని గ్రామాలలో తిరుగుతూ ప్రజలను బజారులోకి రానివ్వకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. గ్రామాలలో కర్ఫ్యూ వాతావరణం నెలకొనటంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. మండలంలోని పలు గ్రామాలు సమస్యాత్మకం, అత్యంత సమస్యాత్మకంగా గుర్తింపు పొందటంతో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలను చేపట్టారు.
మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలెవ్వరూ విచ్చలవిడిగా వీధుల్లో తిరగవద్దని మైకుల ద్వారా ప్రచారం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పోలీసు పికెట్ కొనసాగుతుంది. వారం రోజుల పాటు గ్రామంలో పోలీసు పికెట్ కొనసాగుతుందని ప్రజలు సహకరించాలని పోలీసు వారు కోరుతున్నారు. కౌంటింగ్ అనంతరం మండలంలో ఎక్కడా బాణసంచా కాల్చకుండా, కేరింతలు, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టారు.

ఫలితాల వేళ కర్ఫ్యూ వాతావరణం



నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రహదారి



షాపులు మూసి ఉన్న దృశ్యం



నిర్మానుష్యంగా ఉన్న మాచర్ల-గుంటూరు ప్రధాన రహదారి

దుర్గి: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మండల వ్యాప్తంగా 144 సెక్షన్‌ను పోలీసులు పకడ్బందీగా నిర్వహించారు. మంగళవారం పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో పలు గ్రామాలలో కవాతులు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి కదలికలపై పూర్తి నిఘా ఉంచారు. ఎస్ఐ ఎస్ కోటయ్య ఆధ్వర్యంలో శాంతిభద్రతలను అదుపు చేస్తూ ఎటువంటి అల్లర్లు జరగకుండా చూశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళ బాణసంచా కాల్చకుండా, ఇతరులకు ఇబ్బంది కలిగించటం వంటివి లేకుండా చేశారు. అల్లర్లు జరగకుండా చర్యలు చేపట్టడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మండల కేంద్రమైన దుర్గిలో రహదారులన్నీ నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. ప్రజలు ఇళ్లకే పరిమితమై టీవీలను వీక్షిస్తూ ఫలితాలను ఆసక్తిగా చూశారు.

గురజాలపై పోలీసుల పట్టు

గురజాల : గురజాల మండలంపై పోలీసులు పట్టు సాధించారు. గత నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం జరిగిన కౌంటింగ్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల అనంతరం జరిగిన గొడవలు మరలా పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి పోలీసులు గ్రామాల్లో ప్రజలు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రహదారులు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. కర్ఫ్యూ వాతావరణం గురజాలలో చోటు చేసుకుంది. ఎటువంటి అల్లర్లు జరగకుండా పోలీసులు ప్రతి కూడలిలో గస్తీ కాసారు. డీఎస్పీ సీహెచ్ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సీఐ టి.బాలకృష్ణ, ఎస్ఐలు బి.అనంతకృష్ణ, సౌందర్యన్ రాజన్‌లు గ్రామాల్లో పర్యటిస్తూ ఎటువంటి అల్లర్లు జరగకుండా చర్యలు చేపట్టారు.

చిలకలూరిపేట కౌంటింగ్ ఇలా..

- 18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు
- పోస్టల్ బ్యాలెట్లు ప్రత్యేక కౌంటింగ్



చిలకలూరిపేట: గతనెల 13వ తేదీన జరిగిన నాల్గో విడత సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం అధికారులు వెల్లడించారు. చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన, స్వతంత్ర అభ్యర్థులు 25 మంది పోటీ చేసినప్పటికీ ప్రధానంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, టీడీపీ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు మధ్య గట్టి పోటీ జరిగింది. నరసరావుపేటలోని జేఎన్‌టీయూ కళాశాలలో ఎన్నికల అధికారులు తొలిగా ఓటింగ్ లెక్కింపు ప్రక్రియ చిలకలూరిపేట నియోజకవర్గందే కావడం గమనార్హం. ముందుగా పోస్టల్ ఓటింగ్‌ను ప్రత్యేకించి లెక్కిస్తూ, ఈవీఎంల కౌంటింగ్‌ను 18 రౌండ్లలో పూర్తి చేశారు. నియోజకవర్గంలో మొత్తం 2,26,646 ఓట్లు ఉండగా వాటిలో 1,08,392 మంది పురుష ఓటర్లు, 1,18,205 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.
ఇందులో పురుషులు 92,762 మంది, మహిళలు 95,855 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీటిలో వైఎస్సార్‌సీపీకు 77,036 ఓట్లు దక్కించుకోగా, టీడీపీకు 1,09,573 ఓట్లు సాధించుకుంది. ఇవిగాక హోం, సర్వీస్, పోస్టల్ బ్యాలెట్లు 2,319 ఓట్లు వచ్చాయి. వీటిలో వైఎస్సార్‌సీపీకు 764 కాగా, టీడీపీకి 1489 పడ్డాయి. నోటకు 788 ఓట్లు వేయగా, మిగిలినవి ఇతరులకు దక్కాయి.

రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు ఇలా...


రౌండ్	వైఎస్సార్‌సీపీ	టీడీపీ
1.	4867	7130
2.	4658	5788
3.	4782	6530
4.	5814	5273
5.	4660	5708
6.	4337	5137
7.	3480	5348
8.	4321	5294
9.	3783	6294
10.	4593	6949
11.	4113	7805
12.	4695	7106
13.	5094	7290
14.	2731	8340
15.	5130	6994
16.	4343	6159
17.	5060	5365
18.	575	1063

వైఎస్సార్‌సీపీ కుటుంబంపై టీడీపీ కార్యకర్తల దాడి

గురజాల: వైఎస్సార్‌సీపీకి చెందిన కుటుంబంపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం ముకుమ్మడిగా దాడి చేశారు. గురజాల మండలంలోని పల్లెగుంత గ్రామంలో ఆ గ్రామానికి చెందిన సంపత్ జయరాజు కుటుంబంపై టీడీపీకి చెందిన కార్యకర్తలు వెళ్లి ఇంటిపై రాళ్లతో దాడి చేసి, కర్రలతో కొట్టారు. జయరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదనే అక్కసుతో వైఎస్సార్‌సీపీలో తిరుగుతున్నాననే కోపంతో మా కుటుంబంపై దాడి చేశారన్నారు.
దాడిలో సంపత్ జయరాజు తలకు గాయం కాగా జయరాజు తల్లి సంపత్ వెంకటరావమ్మ చేతికి, తలకు గాయాలైయ్యాయి. వీరిని వెంటనే గురజాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రంకు తరలించి వైద్య సేవలు అందించారు.



గాయపడిన సంపత్ వెంకటరావమ్మ



గాయపడిన సంపత్ జయరాజు